19న జెడ్‌పి స్థాయీ సంఘాల సమావేశాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలను ఈనెల 19వ తేదీన జెడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎల్.ఎన్.వి శ్రీధర్‌రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

ఇలా అయితే వంశ'ధార' ఎలా?

- మూడు జిల్లాలకూ ఒక్కరే ఎస్‌ఇ
- 30 జెఇ పోస్టులు ఖాళీ
- కీలక తరుణంలో పోస్టుల భర్తీపై దృష్టిసారించని ప్రభుత్వం
- సాగునీటిపై ప్రభావం చూపే అవకాశం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి



ఖరీఫ్‌లో వ్యవసాయం ఎంత ప్రాధాన్యమైన అంశమో సాగునీటి రంగమూ అంతే కీలకం. సాగునీరు సాఫీగా సాగితేనే శివారు భూములకు నీరు చేరుతుంది. సాగునీరు సాఫీగా సాగాలంటే గుర్రపుడెక్క, పూడిక తొలగించడంతో పాటు కాలువ గట్లను పటిష్టపరచడం వంటి పనులను ఆ సీజన్‌లో యుద్ధ ప్రాతిపదికన చేయాల్సి ఉంటుంది. అలా చేయాలంటే దాన్ని నిరంతరం పర్యవేక్షించే యంత్రాంగం అవసరం. కానీ వంశధార సర్కిల్‌లో ప్రస్తుతం అదే కొరవడింది. ప్రభుత్వం ఒక రెగ్యులర్ ఎస్ఇని నియమించకపోవడంతో పనుల పర్యవేక్షణకు ఇబ్బందిగా మారింది. దీంతోపాటు 30 జెఇ, మూడు ఇఇ పోస్టులు ఖాళీగా ఉండడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉంటోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఖరీఫ్ సీజన్‌లో ఎలా గట్టెక్కుతామనే చర్చ రైతుల్లో నడుస్తోంది.

జిల్లాలో వంశధార ప్రాజెక్టు అత్యంత ప్రధాన సాగునీటి వనరు. వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే ముఖ్యమైన ప్రాజెక్టు. కుడి, ఎడమ కాలువల పరిధిలో 16 మండలాల్లోని రైతులకు ప్రయోజనం కలిగించే సాగు నీటి కల్పతరువు. ఖరీఫ్‌లో జిల్లాలో అత్యధిక శాతం పంటలు సాగు అయ్యేందుకు దోహదపడుతున్న కీలక ప్రాజెక్టుపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వంశధార ద్వారా ఈ నెలాఖరులోగా నీటి విడుదలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శివారు భూములు తడవాలంటే అతి ముఖ్యమైన పనులు చేపట్టాల్సి ఉంది. ఖరీఫ్ నేపథ్యంలో ప్రస్తుతం కాలువ గట్లు పటిష్ట పరచడం, గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత వంటి పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. పనులన్నీ నామినేషన్ ప్రాతిపదికన సాగునీటి వినియోగదారుల సంఘాలే చేస్తున్నాయి. పనులు ఎలా చేస్తున్నారు? పనుల్లో నాణ్యత ఎంత ఉందనే చూసే పరిస్థితి ప్రస్తుతం అంతంతమాత్రంగానే ఉంది. అందుకు కారణాలు లేకపోలేదు. వంశధారకు రెగ్యులర్ ఎస్ఇ లేకపోవడంతో పాటు 30 మంది జెఇ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా మూడు ఇఇ పోస్టులూ ఖాళీగానే ఉన్నాయి. పనులు ఉధృతంగా సాగుతున్న సమయంలో సిబ్బంది కొరతతో ఎలా నెట్టుకొచ్చేదంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

మూడు జిల్లాలకూ ఒక్కరే ఎస్ఇ

వంశధార సర్కిల్ ఎస్ఇగా పనిచేసిన తిరుపతిరావు గత నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో తోటపల్లి ప్రాజెక్టు రెగ్యులర్ ఎస్ఇగా విధులు నిర్వర్తిస్తున్న స్వర్ణకుమార్‌కు ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఆయన అదనంగా విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్ఇ బాధ్యతలనూ నిర్వర్తిస్తున్నారు. దీంతో జిల్లాకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేని పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్ల క్లియరెన్స్‌కే సమయమంతా సరిపోతోంది. వంశధార ప్రాజెక్టు, ఆఫ్‌షోర్, హిరమండలం ఎత్తిపోతల పథకం తదితర పనులతో పాటు ఖరీఫ్‌లో సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పలురకాల పనులు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించే అవకాశం లేకుండా పోయింది. అదేవిధంగా హిరమండలం, టెక్కలి డివిజన్లతో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్టులూ ఖాళీగానే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సాగునీటి సమస్యలను పరిశీలించే కీలకమైన జెఇలు 71 మంది పనిచేయాల్సి ఉండగా, ప్రస్తుతం 41 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల జెఇలకు ఉద్యోగోన్నతులు కల్పించడంతో వారంతా డిఇలు అయి బదిలీ అయ్యారు. వంశధార నీటిని మరికొద్ది రోజుల్లో కాలువలకు విడుదల చేయనున్న నేపథ్యంలో కాలువల్లో నీటి ప్రవాహ పరిస్థితి, నీటి నియంత్రణ వంటి పనులను ఎవరు చేస్తారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

పనులపై ప్రభావం

వంశధార ప్రాజెక్టు సర్కిల్‌లో ఎస్ఇ, ఇఇలతో పాటు జెఇలు పోస్టులు ఖాళీగా ఉండడంతో పనుల పర్యవేక్షణపై ప్రభావం చూసే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. ఖరీఫ్ నేపథ్యంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద రూ.5.84 కోట్లతో 151 రకాల పనులకు ప్రభుత్వం ఆమోదం తెలపగా రూ.కోటి విలువైన 58 పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. వంశధార కాలువ గట్లను పటిష్ట పరచడం, బ్రీచ్‌లను పూడ్చడం తదితర రూ.4.10 కోట్ల విలువైన 117 రకాల పనులను ప్రభుత్వం మంజూరు చేయగా, అందులో రూ.3.80 కోట్ల విలువైన 113 రకాల పనులు ప్రగతిలో ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్‌జిఎ) రూ.18.26 కోట్ల విలువైన 82 రకాల పనులకు అనుమతి లభించగా, వాటిలో రూ.11.18 కోట్ల విలువైన 51 పనులు ప్రగతిలో ఉన్నాయి. పనులన్నీ నీటి వినియోగదారుల సంఘాలే చేస్తున్నాయి. వీటిని సమగ్రంగా పర్యవేక్షించే పరిస్థితి లేకపోవడంతో పనుల నాణ్యత ఎలా ఉంటుందో అనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రభుత్వం స్పందించి వెంటనే పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వంశధార ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయం

డయేరియాపై అప్రమత్తం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

డయేరియాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ బ్యానర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డయేరియా రహిత సమాజాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల్లో ప్రమాదకరమైన డయేరియాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి జూలై 31వ తేదీ వరకు ఇంప్లిమెంటేషన్ ఫేజ్-2లో భాగంగా డయేరియా నివారణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డయేరియా నుంచి చిన్నపిల్లలను కాపాడేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులను తరచూ శుభ్రపరచుకోవాలని, సురక్షితమైన తాగునీటిని ఉపయోగించాలని, పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరునెలలు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలన్నారు. తర్వాత అనుబంధ ఆహారంతో కూడిన పోషకాహారం ఇవ్వాలన్నారు. పిల్లలకు రోటావైరస్, తట్టు టీకాలు వేయించాలని, చిన్నపిల్లకు డయేరియా వస్తే వైద్యుల సలహా మేరకు ఒఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలను ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామ్స్, డిప్యూటీ డిఎంహెచ్ఒ మేరీ కేథరిన్, వెంకటలక్ష్మి, ఎస్ఒ రామనాగేశ్వరరావు, సూపరింటెండెంట్ డి.భాస్కరకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ అనిత

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
IP: 10 /2025

Between:-
Ampatapu Appa Rao ......Petitioner
And:-
Lukalapu Adinarayana and others ......Respondents

NOTICE

To
R-1). Lukalapu Adinarayana, S/o Not known to the petitioner, Business, aged 50 years, Resident of P.N. Colony, 1st Lane, Balabharathi School, Srikakulam Town, Srikakulam District. Phone No:8374519469.
R-2). Baratam Sankar Kumar, S/o Not known to the petitioner, Business, aged 52 years, Resident of D.No:16-123, Chinna Baratam Veedhi, Srikakulam Town, Srikakulam District. Phone No: 9949230989.
R-3) Arasavilli Veeraswamy, S/o Not known to the petitioner, aged 52 years, Carpenter, Resident of Khazepeta, Srikakulam Town, Srikakulam District. Phone:8179133942.
R-4) Vadada Rama Rao, S/o late Rajappadu, aged 44 years, Resident of D.No: 2-98, Ragolupeta, Ragolu Village, Srikakulam Mandalam, Srikakulam District. Mobile:70329401174.
R-5) Lavete Appa Rao, S/o Appa Rao, aged 43 years, Marble Mestry, Resident of D.No:6-102, Ayyavaripeta, Deepavali Village, Gara Mandalam, Srikakulam District. Mobile:9177169673.
R-6) Bendi Ramanamurty, S/o late Appa Rao, aged 54 years, Messionary Mestry, Resident of D.No:11-34, Seepanaidupeta Village, Srikakulam Town and District. Mobile:7893073563.
7) Binnada Satyam, S/o Pakiru, aged 45 years, Carpenter Mestry, Resident of Reddypeta Village, Vadada Mandalam, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9948027628.
8) Sadhu Appala Ramudu, S/o Not known, aged 44 years, Mestry, Resident of D.No:2-56, Voppangi village, Sanivada panchayathi, Srikakulam Mandalam, Srikakulam District. Mobile:9052293323.
9) Yamdadapu Papa Rao, S/o Not Known, aged 58 years, Working as Dhobi, Resident of D.No:11-86, Kunchala Kurmayyapeta Village, Srikakulam Town and District.
10) Gangadhara Seethanna, S/o Not Known, aged 52 years, Painter, Resident of D.No:Not Known, Pondara Veedhi, peddapadu Village, Srikakulam Town and District. Phone: 9392309517.
R-11) Srikakulam Appa Rao, S/o late Tatamma, aged 52 years, Mestry, Resident of D.No:3-49, Manthri Veedhi, Voppangi Village, Sanivada Post, Srikakulam Mandalam, Srikakulam District. Mobile:9291629242.
R-12) Vempatapu Krishna Rao, S/o late Adimurthy, aged 45 years, Dobhi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Mobile: 9959315904.
13) Challa Sudarsana Rao, S/o papaya, aged 45 years, Road bending Mestry, Resident of Sanivada Village, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9642812921.
14) Tangi Kumari, W/o Sanyasi Rao, aged 45 years, Labour, Resident of D.No:8-212, Thotapalem Village, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9676909783.
15) Baggu Ramu, S/o late MalleswaraRao, aged 45 years, Carpenter, Resident of D.No:3-12, Voppangi Village, Sanivada Post, Srikakulam Mandlam, Srikakulam District. Phone:9177155220.
16) Peddapuni Sankara Rao, S/o Venkata Rao, aged 45 years, Barbar Shop, DNo:13-52-81, Kottalamma Veedhi. Srikakulam Town and District. Phone:9959007185.
17) Vempatapu Appa Rao, S/o late Veerappadu, aged 50 years, Dhobi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone: 9381110347.
18) Vempatapu Dasu, S/o late Veerappadu, aged 50 years, Dhobi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:7702890788.
19) Vempatapu Mukhatamma, W/o late Ramana, aged 46 years, Labour, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone: 99084908773.
20) Vempatapu Srinu, S/o Narasimhulu, aged 5 years, Dhobi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9550746503.
21) Naru Durgamma, W/o late Bheema Rao, aged 45 years, Dhobi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:6300623100.
22) Vempatapu Venu, S/o Narasimhulu, aged 44 years, Kalasi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:8978494082.
23) Savada Krishna, S/o Samam, aged 42 years, Resident of Challapeta, Gara Mandalam, Srikakulam Mandalam, Srikakulam Dis rict. Phone:91770403244.
24) Allu Bharathi, W/o Allu Simhachalam, aged 45 years, Tailor, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone: 9503167619.
25) Sadhu Ramanamma, W/o Not known, aged 50 years, Hosuewife, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandlam, Srikakulam District. Phone:9550681170.
26) Rama Gannemma, W/o Rama Appanna, aged 42 years, Housewife, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandalam, District. Phone:85200404489.
27) Sonangi Alivenu, W/o Krishna, aged 42 years, Labour, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandlam, Srikakulam District. Phone:6281107542.
28) Gaadidesi Appamma, S/o G. Narasimhulu, aged 50 years, Labour, DCCB colony, near AIMS College, Srikakulam Town, Srikakulam District Phone:9491615126.
29) Rama Ramana, S/o Appanna, aged 57 years, Labour, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9502825266.
30) Pradeep Kumar Sing, S/o Bhagavan Singh, aged 38 years, Stickering shop, Resident of Nanubala Street, Srikakulam Town, Srikakulam District. Phone: 9848236296.
31) Budumuru Sridhar Rao, S/o Not known, C/o Bendi Ramanamurty, aged 42 years, Ex-Army, Resident of Seepannaidupeta Village, Srikakulam Mandlam, Srikakulam District. Phone: 8472966820.
32) Kancharana Durga Rao, S/o Not Known, aged 56 years, Mestry, Resident of Venktapuram village, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9440520851.
33) Murapaka Adinarayana, S/o late Parasayya, aged 48 years, Dhobi, Resident of Pedda Relli Veedhi, Srikakulam Town and Mandalam, Srikakulam District. Phone: 9573906186.
34) Murapaka Lakshmana Rao, S/o late Parasayya, aged 50 years, Dhobi, Resident of Pedda Relli Veedhi, Srikakulam Town and Mandalam, Srikakulam District. Phone:6281362265.
35) Dharmana Eswara Rao, S/o Barikadu, aged 40 years, Labour, Resident of near Shivalayam Temple, Voppangi Village, Sanivada Post, Srikakulam Ma ndalam, Srikakulam District. Phone:9502825266.
36) Ippili Laxmana Rao, S/o Thavudu, aged 54 years, LIC Agent, Sanivada Colony, Sanivada Village, Sanivada Post. Srikakulam Mandalam, Srikakulam District.
37) Vempatapu Chinna Rao, S/o Adimurty, aged 52 years, Dhobi, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9000711673.
38) Nadipinti Police, S/o not known, C/o Vempatapu Chinna Rao, aged 30 years, private Employee, Resident of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:9676121138.
39) Reddy Madhava Rao, S/o Appalasuri, aged 50 years, Marble Mestry, Resident of Arasavilli, Srikakularn Town and District. Phone:9949492965. 40) Dora Sanyasi Rao @ Raju, S/o not known, aged 55 years, Cloth Business, resient of Arasavilli, Srikakulam Town and District. Phone:7794011623.
41) Challa Venkata Ramana, S/o Adinarayana, aged 40 years, Carpenter, Resident of Khajipeta Village. Srikakulam Mandalam. Srikakulam District. Phone:9963045358.
42) Kallepalli Guruvu Balaram, S/o not known, aged 40 years, Morble Worker, Village. Srikakulam Mandalam, Srikakulam District. Phone:9701292066.
43) Bammidi Rambabu, S/o late Ganesh, aged 40 years, Labour, Resident of Devangulu Veedhi, Fazulbhagpeta, Srikakulam Town, Srikakulam District.
44) Vempatapu Narayanamma, W/o Narasimhulu, aged 58 years, Dhobi, Resident of of Sanivada Village and Post, Srikakulam Mandalam, Srikakulam District.
45) Ambati Kurma Rao, S/o Not known, aged 45 years, Labour, Resident of Thandyalapeta Village, Srikakulam Mandlam, Srikakulam District. Phone:905272290.
46) Udvala Surya Rao, S/o not known, aged 45 years, Barber shop, Resident of RRR Saloon shop, Near Zilla Parishad, Srikakulam Town and District. Phone:9059468607.
47) Kambakaya Yerrayya, 3/0 Lachayya, aged 50 years, Dhobi, Resident of Sanivada Village and Post. Srikakulam Mandalam, Srikakulam District. Phone:9618824759.
48) Pyde Syamala Rao, S/o not known, aged 51 years, Labour, Resident of Kusalapuram Village. Srikakulam Mandalam, Srikakulam District. Phone:8985406160.
49) Muddada Gagamma, W/o not known, C/o Srikakulam Rama Rao, aged 40 years, Labour, Resident of Voppangi Village, Sanivada Post, Srikakulam Mandalam, Srikakulam District. Phone:8074132376.
50) Guntu Sobha Rani, W/o Krishana, aged 45 years, Housewife, Resident of SaiVilla Apartments, 2nd Floor, Kamalanivas Street, Srikakulam Town, Srikakulam District. Phone:8639022138.

Please take notice that the above matter is posted to **Dt:11-07-2025** for your appearance. You are hereby directed to appear before the above Hon'ble Court on **Dt:11-07-2025 at 10-30 A.M.,** either in person or through advocate without fail. Otherwise the matter will be decided in your absence. Hence this notice.

//BY ORDER//

T. KHAGENDRA NATH,
ADVOCATE FOR THE PETITIONERS,
SRIKAKULAM, CELL: 9440105533.

నిర్వాసితుల సమస్యలపై నిర్లక్ష్యం

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆఫ్‌షోర్ నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి - మెళియాపుట్టి

ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రాజెక్టుల నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరాపు సింహాచలం విమర్శించారు. మండలంలోని చీపురుపల్లి గ్రామ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులు స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డు కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్‌షోర్ నిర్వాసితులు 26 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం అన్యాయమన్నారు. రిజర్వాయర్ పనులు ప్రారంభించి 18 ఏళ్లు కావస్తున్నా, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.120 కోట్ల నుంచి రూ.555 కోట్ల వరకు పెంచినా... నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, పలాస, పాతపట్నం ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావు జోక్యం చేసుకుని నిర్వాసితులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే సరైన మార్గమని, నిర్వాసితులు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ నిర్వాసితుల న్యాయమైన సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వ మొండివైఖరి తగదన్నారు. నిర్వాసితుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. స్థానిక సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు మాట్లాడుతూ యూత్ ప్యాకేజీ కట్ ఆఫ్ డేట్ ఈ ఏడాది డిసెంబరు నెలాఖరు వరకు పెంచాలని కోరారు. సోషల్ ఎకనామిక్ సర్వే చేయని వారికి వెంటనే చేసి పరిహారం చెల్లించాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె.రాము, ఎంపిడిఒ ప్రసాద్ పండాకు వినతిపత్రాలు అందించారు. ధర్నాలో దొర విజయ్ కుమార్, కొక్కిరి కిరణ్, పోలాకి వెంకటరమణ ,లండ వెంకట్రావు, ధర్మాన మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఆఫ్‌షోర్ నిర్వాసితులు

21 నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఈనెల 21వ తేదీ నుంచి పాలిసెట్-2025 కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రవేశాల కన్వీనర్ బి.జానకిరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో ర్యాంకు ఆధారంగా ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తారు. సాంకేతిక విద్యాశాఖ నోటిఫికేషన్ మేరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వెబ్‌బేస్డ్ పద్ధతిలో సీట్లు కేటాయిస్తారు. ఈనెల 20 నుంచి ఆన్‌లైన్‌లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఒసి, బిసిలు రూ.700, ఎస్‌సి, ఎస్‌టిలు రూ.250 కౌన్సెలింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు చెల్లింపు, ఆప్షన్ల నమోదు వెబ్‌సైట్ https://polycet.ap.gov.in పేమెంట్ రశీదుతో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుంది. కౌన్సెలింగ్‌కు ప్రాసెసింగ్ ఫీజు రశీదు, పాలీసెట్ హాల్ టిక్కెట్, ర్యాంకు కార్డు, పదో తరగతి ధ్రువీకరణ పత్రం, నాలుగు నుంచి పదో తరతగతి వరకు స్టడీ సర్టిఫికేట్లతో హాజరు కావల్సి ఉంటుంది. కౌన్సెలింగ్ షెడ్యూల్ 21న 1 నుంచి 15000, 22న 15001 నుంచి 32000, 23న 32001 నుంచి 50000, 24న 50001 నుంచి 68000, 25న 68001 నుంచి 86000, 26న 86001 నుంచి 104000, 27న 104001 నుంచి 120000, 28న 120001 నుంచి చివరి ర్యాంకు విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించనున్నారు. పరిశీలన పూర్తయిన విద్యార్థులు 25, 26 తేదీల్లో 01 నంచి 50000, 27, 28 తేదీల్లో 50001 నుంచి 90000, 29, 30 తేదీల్లో 90001 నుంచి చివరి ర్యాంకు వరకు విద్యార్థులు ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. జూలై 1న అప్షన్ల మార్పుకు అవకాశం ఇచ్చారు. 3న సీట్లు ఎలాట్‌మెంట్ ప్రకటిస్తారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఐదు ప్రభుత్వ, ఐదు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. విద్యార్థులు సమస్యలు ఉంటే హెల్ప్‌లైన్ డెస్క్ నంబర్లు 7995681678, 7995865456, 9177927677 సంప్రదించాలని సూచించారు.

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదు
- 'మీకోసం'కు 114 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల నారాయణ జూనియర్ కళాశాలలో సెలవు రోజు ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నారని, విద్యాసంస్థల్లో పుస్తకాలను విక్రయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.చందు 'మీకోసం'లో ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలోని జెడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'కు జిల్లావ్యాప్తంగా పలు సమస్యలపై 114 వినతులు వచ్చాయి. ఇందులో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు నారాయణ విద్యాసంస్థలు, ఆర్ఐఒ తీరుపై ఫిర్యాదు చేశారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తరగతుల నిర్వహణపై ఆర్ఐఒ దుర్గాప్రసాద్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు హరీష్, జయరాం తదితరులున్నారు. ఇఎండి, ఎఫ్ఎస్‌డిల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలని జి.వి రామానాయుడు ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షతో రద్దు చేసిన చెక్‌పవర్‌ను పునరుద్ధరించాలని బొంతలకోడూరు సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు వినతిపత్రం అందజేశారు. కుశాలపురం జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని స్థానికులు విజ్ఞాపన పత్రం అందజేశారు. టిజిఐ పరిశ్రమ యాజమాన్యం ఉద్యోగుల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. భూమి సమస్యలు, పింఛన్లు, నివాస స్థలాలు, రేషన్ కార్డులు, మౌలిక వసతులపై ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అప్పగిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు.

నారాయణ కళాశాలపై ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

మహా రాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వారి దివ్య సముఖమునకు
A.S No.30/2024

Between:-
వావిలిపల్లి సుజాత ....అప్పీలెంట్
And:-
పప్పల సత్యనారాయణ మరియు వగైరాలు ....రెస్పాండెంట్స్

To,
R-13: చదువుల శ్రావణ కుమార్, S/o లేటు విజయ కుమార్, సాకేన వేంకటేశ్వర కాలనీ, పొందూరు గ్రామం.
R-14: చదువుల సింధు S/o లేటు విజయ కుమార్, సాకేన వేంకటేశ్వర కాలనీ, పొందూరు గ్రామం.
R-15: గురుగుబిల్లి సుజాత S/o లేటు అప్పారావు, సాకేన వేంకటేశ్వర కాలనీ, పొందూరు గ్రామం.
R-17: గురుగుబిల్లి రోజా కుమారి S/o లేటు అప్పారావు, సాకేన వేంకటేశ్వర కాలనీ, పొందూరు గ్రామం. పొందూరు మండలం, పొందూరు పోస్ట్, శ్రీకాకులం జిల్లా.

పై నెంబర్ లో అప్పీలెంట్ పొందూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ లో OS No.54/2016 ఫైలు డిక్రీ జడ్జ్మెంట్ తే.23-08-2024 పైన అప్పీల్ దాఖలు చేసి మీ వగైరాలకు అప్పీల్ నోటీస్లు చాలా సార్లు పంపించినప్పటికి మీరు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. మీ వగైరాలు మీద పైనెంబర్ అప్పీల్ ధాఖలు చేసినందున మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల మీ వగైరాలు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే. 30-06-025 ది ఉదయం గం॥ 10-30ని॥** పై కోర్ట్ వారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమనందు తీర్మానం చేయడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

రాజాం.
15-06-2025.

వై. సత్య శ్రీనివాస్
అప్పీలెంట్ తరపు న్యాయవాది,
సెల్: 8309885495.

ఏడాదంతా మోసమే

మాజీ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉందనిలని మాజీ మంత్రి, వైసిపి నాయకులు సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రగతి భవన్‌లో 'జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.2.80 లక్షల కోట్లు డిబిటి రూపంలో ప్రజలకు నేరుగా అందిస్తే, అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. 2.7 లక్షల మంది మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రంలో 14.50 లక్షల మంది పిల్లలు బడి బయట ఉన్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్తున్నారని, బడి మానేసి పనులకు వెళ్లడం ప్రభుత్వానికి సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సవాల్‌పై స్పందిస్తూ అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధమని... తేదీ, సమయం చెప్తే రావడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్‌పి రమణ

బాధితులకు సత్వర పరిష్కారం చూపాలి

శ్రీకాకుళం సిటీ: ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అదనపు ఎస్‌పి కె.వి రమణ అర్జీలు స్వీకరించారు. 56 మంది ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత స్టేషన్ల అధికారులకు తక్షణమే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వృద్ధులు, వికలాంగ అర్జీదారుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా, తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులకు ఆదేశించారు.

తక్షణమే పే స్కేల్ అమలు చేయాలి

డిటికి వినతిపత్రం అందజేస్తున్న వికెఓఎలు

పలాస: గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పేస్కేలు అమలు చేయాలని వికెఓఎ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వికెఓఎలు తమ సమస్యలపై ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న వికెఎలకు వికెఓలుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వికెఎలుగా నియమించాలని కోరారు. అటెండర్, నైట్ వాచ్‌మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో వికెఎ సంఘం అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మణరావు, కార్యదర్శి బి.తిరుపతిరావు, సిహెచ్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం తప్పనిసరి

ప్రోత్సాహకాలతో విద్యార్థులు

కవిటి: ఏ రంగంలోనైనా ప్రతిభ కనబరిచిన వారిని తప్పనిసరిగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విశ్రాంత హెచ్‌ఎం పండి బలరామమూర్తి, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నెయ్యల విశ్వనాథం అన్నారు. ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులు బైరెడ్డి పవిత్ర, నెయ్యల హసిని, బైరెడ్డి హర్షితలకు 1979-80 ఏడాదిలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు నగదు బహుమతితో పాటు మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ తెప్పల మోహనరావు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రోత్సహించాలన్నారు. బెందాళం రాంబాబు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ఎన్‌సిసి జూనియర్ విభాగానికి సంబంధించిన కెడెట్ వెల్ఫేర్ సొసైటీ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ అవార్డుల్లో నలుగురు విజేతలుగా ఎంపికయ్యారు. ఈ పాఠశాల నుంచి నాలుగు అవార్డులు సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం గొంటి గిరిధర్ అన్నారు. సోమవారం పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో రూ.6 వేల చెక్కులను బహుకరించి విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఎన్‌సిసి అధికారులు మోహనరావు, శరత్ కుమారిలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పైల రవికుమార్, షేక్ షావలి, అప్పల శివాజీ, ఈశ్వరరావు, మనోహరరావు, ఉమా కుమారి, జి.కుమారి, ఎస్. అరుణ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర ధ్రువపత్రాల పంపిణీ

సర్టిఫికెట్లు అందజేస్తున్న సంజీవ రెడ్డి

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిత్యానంద సాధనలో హరిద్వార్ పతంజలి యోగా పీఠం నుంచి యోగా శిక్షణ పొందిన యోగా టీచర్ పైలా దీక్షిత రెడ్డికి యోగా గురువు సంజీవరెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం యోగాసాధకులకు పుస్తకాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో యోగా సాధకులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

పలాస: ఆపదలో ఉన్న మహిళల రక్షణకు శక్తియాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం ఎఎస్ఐ ఎం.రవి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి యాప్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే 112 నంబర్‌కు తెలియజేయాలన్నారు. ఆయనతో సిబ్బంది ఉన్నారు.

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పొందూరు: వికలాంగులైన చిన్నారుల తల్లిదండ్రులు భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ-2 పట్నాన రాజారావు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీ పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు దినేష్, రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారిగా మన్మథరావు

సరుబుజ్జిలి: మండల వ్యవసాయ అధికారిగా కె.మన్మధరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన బి.పద్మనాభం ఆమదాలవలస సాయిల్ టెస్టింగ్ ఆఫీసర్ (ఎస్‌టిఓ)గా బదిలీపై వెళ్లారు. ఈ స్థానంలో పొలాకి నుంచి బదిలీపై వచ్చిన మన్మధరావు ఎఒగా బాధ్యతలు చేపట్టారు. మండల వ్యవసాయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

నందిగాం: మండలం నరేంద్రపురం పంచాయతీ పరిధిలో పాలవలస గ్రామంలో రోగులు జెమ్స్ సౌజన్యంతో సర్పంచ్ బి. సన్యాసిరావు ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వందమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ అనీషా ఆధ్వర్యంలో ఎఎన్ఎం కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పి వరలక్ష్మి, కార్యదర్శి ఎన్.పల్లారావు, కె.వెంకటరావు, జిల్లా హ్యుమన్ రైట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.వెంకట్రావు, ఆశ, భానుమతి, పిఆర్‌ఓ కామరాజు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో జంగిల్ క్లియరెన్స్

ఆమదాలవలస: మండలంలోని దివాంజిపేట గ్రామ శ్మశాన వాటిక పరిసరాల్లోని పిచ్చి మొక్కలను గ్రామ యువత పూర్తిస్థాయిలో తొలగించి జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. ఈ సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందించడం విశేషం. గ్రామస్థుల ఆధ్వర్యంలో సమిష్టిగా జంగిల్ క్లియరెన్స్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులలో ఆర్థికంగా సహాయపడిన ప్రతిఒక్కరికి గ్రామ యువత ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ యువత ఎడ్ల రాంబాబు, జోగి సత్యనారాయణ, బలగ ప్రసాదరావు, జోగి వంశీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు పుస్తకావిష్కరణ

టెక్కలి రూరల్: పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తిలక్ తదితరులు

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు, సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనంతా అక్రమాలు, అరెస్టులతో సాగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, సూపర్ సిక్స్ విషయంలో ఏడాది కాలంలో ఎంతమందికి హామీలను అమలు చేయలేని అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారన్నారు. తప్పుడు ఆరోపణలతో వైసిపి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయడానికే కూటమి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటున్నారన్నారు. గతంలో అమ్మఒడిని అర్ధఒడిగా అభివర్ణించిన లోకేష్ ఇప్పుడు అదే అమ్మఒడిని తల్లికి వందనంగా పేరు మార్చి అవే నియమాలను పాటించిన మిమ్మల్ని ఏమనాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, జడ్‌పిటిసి కాయల రమణ, మీసాల సీతంనాయుడు, వైసిపి రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి పిన్నింటి సత్యంనాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు దోల వెంకట రమణ, దన్నాన రాజీనాయుడు, బోర సాయిరామ్ రెడ్డి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షులు పైడి శ్రీనివాసరావు, ఎంపిటిసి కర్మిణ్జి రమణ, ఎంపిటిసి ప్రతినిధి కూనపు నరసింగరావు, ఉప సర్పంచ్ కూనపు పోలీసు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని టెక్కలి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. టెక్కలి వైసిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. టిడిపి అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.

ఆమదాలవలస : వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రవికుమార్

రణస్థలం : పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నందిగాం ఎంపిపి నడుపూరు శ్రీరామమూర్తి, సంతబొమ్మాళి జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, కోటబొమ్మాళి, టెక్కలి ఎంపిపి ప్రతినిధులు రోనంకి మల్లేశ్వరరావు, ఆట్ల రాహుల్ కుమార్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మార్పు అశోక్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, వైసిపి మండల అధ్యక్షులు సంపతరావు హేమ సుందర్ రాజు, ఫల్గుణరావు, సత్యం, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: చంద్రబాబు ప్రతి హామీ మోసమేనని వెన్నుపోటు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేట వద్ద నున్న వైసిపి కార్యాలయంలో చంద్రబాబు ఏడాది పాలనపై వైసిపి ప్రచురించిన పుస్తకాన్ని నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బదులుగా లోకేష్ రచించిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతున్నారన్నారు. సరుబుజ్జిలి జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్, బూర్జ మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, పట్టణ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, జిల్లా ఇంటెలెక్చువల్ విభాగం అధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

పలాస : కిట్లుతో విద్యార్థులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పిల్లలందరూ చదువుకోవాలన్న లక్ష్యంగా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పదకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టివిఎస్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పలాస: మండలం కిష్టుపురం పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మామిడి.రోజా, యూనిట్ ఇన్‌ఛార్జి బి.కృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు తులసిరావు, ముకుందరావు, మోహనరావు, ప్రధానోపాధ్యాయులు డివిఎస్ నారాయణ, సింహాచలం పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని బొరివంక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాల పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి దుద్ది సతీష్, మాజీ ఎంపిటిసి బెందాలం, విజయ కష్ణ, బల్లెడ జయప్రకాష్, పాఠశాల హెచ్‌ఎం రఘు పాణిగ్రాహి, విద్యాకమిటీ చైర్మన్ బృందావన్, విశ్రాంత ఉపాధ్యాయుడు మోహనరావు, భగీరథి దలై, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: మండలంలోని బంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో స్థానిక సర్పంచ్ నడుకుదిటి రజని విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం పంపిణీ చేయడంతో విద్యాసాధనకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఎంఇఒ అజ్జాడ త్రినాథరావు, సిఆర్‌పి యు. శ్రీనివాసరావు, వార్డుమెంబర్ కరుణ, టి.అప్పలరాజు, పాఠశాల హెచ్‌ఎం జి.సుజన, ఉపాధ్యాయులు డి.కోటేశ్వర రావు, వి.బాలభాస్కర్, జె.వెంకటేశ్వరి పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : విద్యార్థులకు కిట్లును పంపిణీ చేస్తున్న సూర్యనారాయణ

సోంపేట: మండలంలోని జింకిపద్ర, సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్థానిక ఎంపిపి నిమ్మన దాసు ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి, ఎస్ జానీ, పి. హేమ, సిహెచ్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురక, నిద్రలేమిపై నేడు వైద్యశిబిరం

శ్రీకాకుళం సిటీ: నగరంలోని రిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం గురక, నిద్రలేమి సమస్యలపై ప్ర త్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శేషాచలం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రూం నంబర్ 20లో శిబిరం నిర్వహించను న్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు డాక్టర్ బి.సతీష్ కుమార్ 7989677629 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. సలహాలు, చికిత్స అందజేయనున్నట్లు తెలిపారు.

నేడు లావేరు మండల సమావేశం

లావేరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనుందని, ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరుకావాలని ఎంపిడిఒ పి.వెంకటరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలన్నారు.

తల్లికి వందనం అమలు చేయాలి

ఆమదాలవలస : అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన స్వచ్ఛ భారత్ మండల కో-ఆర్డినేటర్లుగా పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ప్రభుత్వం తల్లికి వందనం పథకం వర్తించకుండా కోత విధించిండం తగదని యూనియన్ నాయకుడు చల్లా కామేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తల్లికి వందనం పథకం సాయం అందక పోవడంతో కో-ఆర్డినేటర్లు ఆందోళన చెందుతున్నారని, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న తమకు సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని కోరారు. యూనియన్ నాయకులు లక్ష్మునాయుడు, యల్లన్న పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సుపై సానుకూల నిర్ణయం

కవిటి: మండలంలోని మత్స్యకార గ్రామాలను సోంపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ మండలం లోని 22 గ్రామాలకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్ బ్రహ్మానంద రెడ్డికి తాను రాసిన లేఖపై సానుకూల స్పందన వచ్చిందని సీడాప్ మాజీ చైర్మన్ శ్యాం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం డిపిటిఒ కార్యాలయం ద్వారా త్వరలోనే తమ బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించి కార్యాచరణ సిద్ధం చేస్తుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమాచారం అందించినట్టు తెలిపారు. ఈ నిర్ణయంపై శ్యాం ప్రసాద్ రెడ్డి ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పెన్షనర్ల సమావేశం

రణస్థలం: రణస్థలం, లావేరు మండలాల పెన్షనర్ల సమావేశం మంగళవారం ఉదయం 9 గంటలకు గరికపాలేం కాలనీలో నిర్వహించబడునని, పెన్షనర్లు అందరూ పాల్గొనాలని అధ్యక్ష, కార్యదర్శులు పున్నాన నరసింహులు నాయుడు, ఎడ్ల పాపినాయుడు అన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యల సేకరణతో పాటు వాటి పరిష్కారానికి కృషి తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సంఘ ప్రతినిధులు సిహెచ్ గోపాలరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 362 మంది ఎంపిక

పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విద్యావాహిని డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు 829 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు హాజరుకాగా వారిలో 362 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన నిరుద్యోగులకు కళాశాల యజమాన్యం ఆధ్వర్యంలో నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు, ప్రిన్సిపాల్ గిరిబాబు, డైరెక్టర్ పి.సంధ్యారాణి, మన్మధరావు, జూనియర్ కళాశాల ఎఒ ఖగేశ్వరరావు, 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొర్లాంలో పోలీసుల తనిఖీలు

సోంపేట: మండలంలోని కొర్లంలో అక్రమ మద్యం, గంజాయి కోసం స్థానిక పోలీసులు సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో పోలీసు జాగిలాలతో కిరణా షాపులను, షాపింగ్ కాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- గార

ఆరోగ్యకరమైన సమాజానికి 'యోగా' అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. చారిత్రిక ప్రదేశాల్లో ఒకటైన గార మండలం శ్రీకూర్మంలో నెలరోజుల యోగాంధ్ర వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, యోగాసాధకులతో కలసి యోగాంధ్రాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెలరోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ శ్రీకాకుళంలో

యోగాతో ఆరోగ్యకరమైన జీవనం

యోగాంధ్రను పండగలా నిర్వహిస్తున్నామని, 21న విశాఖపట్నంలో ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో ప్రధాని మోడీ పాల్గొంటారన్నారు. భారతీయ జీవన విధానంలో యోగా భాగమైందని, యోగాతో ఒత్తిడిని జయించి, శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమవు తుందన్నారు. జిల్లా అధికారులు, స్థానిక ప్రజలు, యోగా శిక్షకులు, యోగా సాధకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు: యోగా కార్యక్రమంలో భాగంగా స్థానిక రామాలయం ప్రాంగణంలో సోమవారం టిడిపి నాయకులు లోతుగడ్డ ఇందిరరామ్ ఆధ్వర్యంలో యువకులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా టీచర్ గేదెల మన్మధరావు పలురకాల ఆసనాలు వేయించారు. లోతుగడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, పున్నగిరి మాస్టారు, పడాల వెంకట కృష్ణ, లోతుగెడ్డ ఆనంద్, ఆంజనేయులు, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాల పంపిణీ

రణస్థలం రూరల్: మండలం బంటుపల్లిలో ఖరీఫ్-2025లో భాగంగా ఎంటియు-1121 అధిక దిగుబడిని ఇచ్చే వరి విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ రజని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జి.కరుణ, అప్పలరాజు,

వజ్రపుకొత్తూరు : విత్తనాలు పంపిణీ చేస్తున్న నాయకులు

రణస్థలం రూరల్: విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ రజని

ప్రసాద్, సెక్రటరీ నారాయణమ్మ రైతులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు సురాడ మోహనరావు అన్నారు. సోమవారం స్థానిక రైతుసేవా కేంద్రం వద్ద రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేశారు. ఐదు రకాల వరి విత్తనాలు రాయితీపై రైతులకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.సాంబమూర్తి, ఉమామహేశ్వరరావు, దానయ్య, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి- రణస్థలం

కిరణ్ కుమార్, తహశీల్దార్

మండలంలో ఎక్కువ భాగం రెవెన్యూ సమస్యలపై అర్జీలు చేత పట్టుకుని రైతులు, లబ్ధిదారులు పలు సమస్యలపై వస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం 'ప్రజాశక్తి' తో మాట్లాడుతూ మండలంలో న్యాయం కోసం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రతిఒక్క లబ్ధిదారుని అర్జీని సాధ్యమైనంత వరకు కార్యాలయ సిబ్బందితో కలిసి పరిష్కరించే దశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి అర్జీలు అందిస్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించ బడుతుందని పేర్కొన్నారు. భూసమస్యలపై గ్రామాల్లో తగదాలు పడి పోలీసు స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయాన్ని వృథా చేసుకోవద్దని హితవుపలికారు. గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు.

పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వైద్యశిబిరం

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు పైడితల్లి అమ్మవారి గ్రామదేవత ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడురోజుల పాటు ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. మండలంలో పొందూరుతో పాటు జోగెన్నపేట, లక్ష్మీపేట, ఎరుకుల పేట, ఎరుకుల కాలనీ, అలబోయినపేట, తాపీమేస్త్రి కాలనీ, కృష్ణాపురం గ్రామాల్లో పండుగలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పండుగల కోసం దూరప్రాంతాలకు వలస వెళ్లిన స్థానికులు వారం రోజులు ముందుగానే ఆయా గ్రామాలకు చేరుకోగా బంధువులు, స్నేహితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

సందడిగా గ్రామదేవత ఉత్సవాలు

పండుగ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడే వాహనాలను నిలుపుదల చేసేందుకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని, కేటాయించిన స్థలాల్లోనే వాహనాలను నిలుపుదల చేయాలని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు.

పండుగ సందర్భంగా ఎక్కడా వ్యాధులు, అనారోగ్య సమస్యలు వంటివి తలెత్తకుండా ఉండేలా కింతలి, తాడివలస పిహెచ్‌సిల వైద్యాధికారులు నవీన్, శివశంకర్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చెత్తాచెదారాలను తొలగించి డంపింగ్ యార్డులకు తరలించారు. అలాగే విద్యుత్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టినట్లు ఎఇ సుధీర్ పేర్కొన్నారు. ఆయా పంచాయతీల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా చేపడుతున్న పనులను ఎంపిడిఒ మీసాల మన్మధ రావు, తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు, ఇఒపిఆర్‌డి సింహాచలం, ఇఒ కె.మోహన్‌బాబులు పర్య వేక్షిస్తున్నారు. అలాగే పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకుట్టు కున్నాయి.

వివాహిత అనుమానాస్పద మృతి

రాజేశ్వరి (ఫైల్)

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని పాలవలస గ్రామానికి చెందిన గోకర్ల రాజేశ్వరి (25) అనే మహిళ ఆదివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఎర్రముక్కాం గ్రామ సమీపంలోని జీడి తోటల్లో గుర్తుతెలియని మహిళ మృతదేహం సగం కాలిపోయి కనిపించినట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కాశీబుగ్గ డి.ఎస్.పి వెంకట అప్పారావు, సోంపేట సిఐ మంగరాజు, ఎస్‌ఐలు హరిబాబు, కష్ణప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారాన్ని సేకరించారు. పాలవలస గ్రామానికి చెందిన గోకర్ల రాజేశ్వరిగా గుర్తించారు. రాజేశ్వరికి ఐదు నెలల పాపతో పాటు మరో కుమార్తె ఉంది. ఈమె భర్త ఉపాధి కోసం విదేశాల్లో ఉంటున్నాడు. రాజేశ్వరి తల్లిదండ్రులు పిడి మందస గ్రామంలో ఉంటున్నారు. ఐదురోజుల క్రితం తల్లిదండ్రుల వద్దకు వెళ్తానని చెప్పి వెళ్లిన రాజేశ్వరి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు మందసలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆదివారం ఎర్రముక్కం జీడితోటల్లో అనుమానస్పద స్థితిలో మహిళ మృతదేహం సగం కాలిపోయి కనిపించిందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఆనవాళ్ళ కోసం ప్రయత్నించగా రాజేశ్వరి మృతదేహంగా గుర్తించారు. సంఘటనపై మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతి చెందిన వ్యక్తి

కోటబొమ్మాళి: మండలం హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ సమీపంలోని ఫ్లైఓవర్ కింద సోమవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడి వయసు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, నీలంరంగు టీషర్ట్, ఆకుపచ్చ రంగు లుంగీ ధరించి ఉన్నాడని జిఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ సోమేశ్వరరావు పేర్కొన్నారు. మృతుడు వివరాలు తెలిస్తే 9492250069 నంబర్‌కు సంప్రదించా లన్నారు.

రైలు నుంచి జారిపడి వృద్ధుడు మృతి

పొందూరు: పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి పెద్దకోట నాగేశ్వరరావు (56) అనే వృద్ధుడు మృతి చెందినట్లు సోమవారం జిఆర్‌పి ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. మృతుడిది కోటబొమ్మళి మండలంలోని పెద్దబమ్మిడి గ్రామం. విశాఖపట్నం నుంచి రైలులో స్వగ్రామం వస్తుండగా పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సంఘటనపై మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

పోలీసు లాంఛనాలతో నిర్వహిస్తున్న అంత్యక్రియలు

పోలీస్ లాంఛనాలతో జగదీష్ అంత్యక్రియలు

సోంపేట: మండలంలోని ఎర్రముక్కాం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ జగదీష్ అంత్యక్రియలు సోమవారం పోలీస్ లాంఛనాలతో జరిగాయి. రోడ్డు ప్రమాదంలో గాయలపాలై చికిత్స పొందుతూ జగదీష్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు కాశీబుగ్గ డిఎస్‌పి వెంకట అప్పారావుతో పాటు ఇచ్చాపురం రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొని నివాళ్లర్పించారు. డిఎస్‌పి జగదీష్ పాడే మోసి కన్నీటి పర్యాంత మయ్యారు. కార్యక్రమంలో సూరాడ చంద్రమోహన్, మడ్డు కుమార్ పాల్గొన్నారు.


పులిపిల్లను పోలి ఉన్న జంతువు

పులిని పోలిన జంతువు సంచారం

టెక్కలి రూరల్: టెక్కలి మండలం తొలుసూరుపల్లి పంచాయతీ జయకృష్ణాపురం గ్రామ సమీపంలో గతమూడు రోజులుగా పులి పిల్లను పోలి ఉన్న జంతువు సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సోమవారం అటవీశాఖ అధికారులకు సమాచారం అందడంతో వారు వెంటనే చర్యలు చేపట్టి జంతువును సురక్షితంగా పట్టు కున్నారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చు కున్నారు. ఆ జంతువును విశాఖపట్నం జూకు తరలించారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షునికి పరామర్శ

పలాస: విశాఖపట్నం జిల్లా గాజువాకలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పలాస నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షుడు లొడగల కామేశ్వరరావు, కిక్కర ఢిల్లీరావు, కొరికాన శంకర్, కొండే నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫ్యాన్ వితరణ

నందిగాం: స్థానిక శాఖా గ్రంథాలయానికి ఇటీవల కొంత కాలంగా భవన సమస్యలు, ఫర్నిచర్ కొరత కారణంగా రోజువారి గ్రంథపాఠకులు వచ్చి చదువుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇటువంటి సమయంలో నందిగాం మండలం నరేంద్రపురం గ్రామ విశ్రాంత న్యాయవాది జీరు కాంతారావు సోమవారం గ్రంథాలయాధికారి ఎస్. ఉదయ్ కిరణ్‌కు సీలింగ్ ఫ్యాన్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లా డుతూ గ్రంథాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఫ్యాన్ అందజేస్తున్న కాంతారావు